# أدعية جامعة

# సమగ్ర దుఆలు (ప్రార్థనలు)

# సమగ్ర దుఆలు (ప్రార్థనలు)[1]

## మొదటిది: ఖుర్ఆన్ లోని దుఆలు.

رَبَّنَا تَقَبَّلْ مِنَّا إِنَّكَ أَنتَ السَّمِيعُ الْعَلِيمُ* وَتُبْ عَلَيْنَآ إِنَّكَ أَنتَ التَّوَّابُ الرَّحِيمُ. رَبَّنَا آتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَفِي الآخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ النَّارِ. رَبَّنَا لَا تُؤَاخِذْنَا إِن نَّسِينَا أَوْ أَخْطَأْنَا. رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَا إِصْرًا كَمَا حَمَلْتَهُ عَلَى الَّذِينَ مِن قَبْلِنَا. رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِ وَاعْفُ عَنَّا وَاغْفِرْ لَنَا وَارْحَمْنَآ أَنتَ مَوْلَانَا فَانصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ. رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِن لَّدُنكَ رَحْمَةً إِنَّكَ أَنتَ الْوَهَّابُ. رَبَّنَا إِنَّنَا آمَنَّا فَاغْفِرْ لَنَا ذُنُوبَنَا وَقِنَا عَذَابَ النَّارِ. رَبِّ هَبْ لِي مِن لَّدُنْكَ ذُرِّيَّةً طَيِّبَةً إِنَّكَ سَمِيعُ الدُّعَاءِ. رَبَّنَا آمَنَّا بِمَا أَنزَلَتْ وَاتَّبَعْنَا الرَّسُولَ فَاكْتُبْنَا مَعَ الشَّاهِدِينَ. ربَّنَا اغْفِرْ لَنَا ذُنُوبَنَا وَإِسْرَافَنَا فِي أَمْرِنَا وَثَبِّتْ أَقْدَامَنَا وانصُرْنَا عَلَى الْقَوْمِ الْكَافِرِينَ. رَبَّنَا مَا خَلَقْتَ هَذا بَاطِلاً سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ. رَبَّنَا إِنَّكَ مَن تُدْخِلِ النَّارَ فَقَدْ أَخْزَيْتَهُ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ رَّبَّنَا إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُنَادِي لِلإِيمَانِ أَنْ آمِنُواْ بِرَبِّكُمْ فَآمَنَّا رَبَّنَا فَاغْفِرْ لَنَا ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّئَاتِنَا وَتَوَفَّنَا مَعَ الأبْرَارِ. رَبَّنَا وَآتِنَا مَا وَعَدتَّنَا عَلَى رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ الْقِيَامَةِ إِنَّكَ لَا تُخْلِفُ الْمِيعَادَ. رَبَّنَا ظَلَمْنَا أَنفُسَنَا وَإِن لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُونَنَّ مِنَ الْخَاسِرِينَ. رَبَّنَا لَا تَجْعَلْنَا مَعَ الْقَوْمِ الظَّالِمِينَ. حَسْبِيَ اللَّهُ لا إِلَهَ إِلاَّ هُوَ عَلَيْهِ تَوَكَّلْتُ وَهُوَ رَبُّ الْعَرْشِ الْعَظِيمِ. رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلْقَوْمِ الظَّالِمِينَ وَنَجِّنَا بِرَحْمَتِكَ مِنَ الْقَوْمِ الْكَافِرِينَ. رَبِّ اجْعَلْ هَذَا الْبَلَدَ آمِنًا وَاجْنُبْنِي وَبَنِيَّ أَن نَّعْبُدَ الأَصْنَامَ. رَبِّ اجْعَلْنِي مُقِيمَ الصَّلَاةِ وَمِن ذُرِّيَّتِي رَبَّنَا وَتَقَبَّلْ دُعَاءِ. رَبَّنَا اغْفِرْ لِي وَلِوَالِدَيَّ وَلِلْمُؤْمِنِينَ يَوْمَ يَقُومُ الْحِسَابُ. رَبَّنَا آتِنَا مِن لَّدُنكَ رَحْمَةً وَهَيِّئْ لَنَا مِنْ أَمْرِنَا رَشَدًا. رَبِّ اشْرَحْ لِي صَدْرِي، وَيَسِّرْ لِي أَمْرِي. رَّبِّ زِدْنِي عِلْمًا. لا إِلَهَ

[1] ఈ దుఆలు సమగ్రమైనవి, ఇవి ఖుర్ఆన్ లోనుండి లేదా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిరూపితమైనవి. ఈ దుఆలను ఏ సమయములోనైనా మరియు ఏ ప్రదేశములోనైనా చేయవచ్చు, మరియు తవాఫ్, సయీ, అరఫాత్ మరియు ముజ్దలిఫాలో కూడా చేయవచ్చు, కానీ ఇవి వాటికి మాత్రమే ప్రత్యేకమైనవి కావు.

إِلا أَنتَ سُبْحَانَكَ إِنِّي كُنتُ مِنَ الظَّالِمِينَ. رَبِّ لا تَذَرْنِي فَرْدًا وَأَنتَ خَيْرُ الْوَارِثِينَ. رَّبِّ أَعُوذُ بِكَ مِنْ هَمَزَاتِ الشَّيَاطِينِ وَأَعُوذُ بِكَ رَبِّ أَن يَحْضُرُونِ. رَبَّنَا آمَنَّا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَأَنتَ خَيْرُ الرَّاحِمِينَ. رَّبِّ اغْفِرْ وَارْحَمْ وَأَنتَ خَيْرُ الرَّاحِمِينَ. رَبَّنَا اصْرِفْ عَنَّا عَذَابَ جَهَنَّمَ إِنَّ عَذَابَهَا كَانَ غَرَامًا. إِنَّهَا سَاءَتْ مُسْتَقَرًّا وَمُقَامًا. رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَاجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا. رَبِّ أَوْزِعْنِي أَنْ أَشْكُرَ نِعْمَتَكَ الَّتِي أَنْعَمْتَ عَلَيَّ وَعَلَى وَالِدَيَّ وَأَنْ أَعْمَلَ صَالِحًا تَرْضَاهُ وَأَدْخِلْنِي بِرَحْمَتِكَ فِي عِبَادِكَ الصَّالِحِينَ. رَبِّ إِنِّي ظَلَمْتُ نَفْسِي فَاغْفِرْ لِي. رَبِّ نَجِّنِي مِنَ الْقَوْمِ الظَّالِمِينَ. عَسَى رَبِّي أَن يَهْدِيَنِي سَوَاءَ السَّبِيلِ. رَبِّ إِنِّي لِمَا أَنزَلْتَ إِلَيَّ مِنْ خَيْرٍ فَقِيرٌ. رَبِّ هَبْ لِي مِنَ الصَّالِحِينَ. رَبِّ أَوْزِعْنِي أَنْ أَشْكُرَ نِعْمَتَكَ الَّتِي أَنْعَمْتَ عَلَيَّ وَعَلَى وَالِدَيَّ وَأَنْ أَعْمَلَ صَالِحًا تَرْضَاهُ وَأَصْلِحْ لِي فِي ذُرِّيَّتِي إِنِّي تُبْتُ إِلَيْكَ وَإِنِّي مِنَ الْمُسْلِمِينَ. رَّبَّنَا عَلَيْكَ تَوَكَّلْنَا وَإِلَيْكَ أَنَبْنَا وَإِلَيْكَ الْمَصِيرُ. رَبَّنَا اغْفِرْ لَنَا وَلِإِخْوَانِنَا الَّذِينَ سَبَقُونَا بِالإِيمَانِ وَلا تَجْعَلْ فِي قُلُوبِنَا غِلاً لِّلَّذِينَ آمَنُوا رَبَّنَا إِنَّكَ رَؤُوفٌ رَّحِيمٌ. رَبَّنَا لا تَجْعَلْنَا فِتْنَةً لِّلَّذِينَ كَفَرُوا وَاغْفِرْ لَنَا رَبَّنَا إِنَّكَ أَنتَ الْعَزِيزُ الْحَكِيمُ. رَبَّنَا أَتْمِمْ لَنَا نُورَنَا وَاغْفِرْ لَنَا إِنَّكَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ.

ఓ మా ప్రభూ! మా ఈ సేవను స్వీకరించు. నిశ్చయంగా, నీవు మాత్రమే సర్వం వినేవాడవు, సర్వజ్ఞుడవు.

మా పశ్చాత్తాపాన్ని అంగీకరించు. నిశ్చయంగా, నీవే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడవు, అపార కరుణా ప్రధాతవు.

ఓ మా ప్రభూ! మాకు ఇహలోకంలో మంచిని మరియు పరలోకంలో కూడా మంచిని ప్రసాదించు మరియు మమ్మల్ని నరకాగ్ని నుండి కాపాడు!

ఓ మా ప్రభూ! మేము మరిచిపోయినా గానీ, పొరబడ్డా గానీ మమ్మల్ని శిక్షించకుము.

ఓ మా ప్రభూ! పూర్వం వారిపై మోపినట్టి భారం మాపై మోపకు.

ఓ మా ప్రభూ! మేము సహించలేని భారం మాపై వేయకు. మమ్మల్ని మన్నించు, మమ్మల్ని క్షమించు మరియు మమ్మల్ని కరుణించు. నీవే మా సంరక్షకుడవు, కావున సత్యతిరస్కారులకు విరుద్ధంగా మాకు విజయము (సహాయము) నొసంగు.

ఓ మా ప్రభూ! మాకు సన్మార్గం చూపిన తరువాత మా హృదయాలను వక్రమార్గం వైపునకు పోనివ్వకు. మరియు మాపై నీ కారుణ్యాన్ని ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వప్రదుడవు.

ఓ మా ప్రభూ! మేము నీపై విశ్వాసముంచాము, కాబట్టి మా పాపాలను మన్నించు మరియు నరకాగ్ని శిక్ష నుండి మమ్మల్ని రక్షించు.

ఓ నా ప్రభూ! నీ కనికరంతో నాకు కూడా ఒక మంచి సంతానాన్ని ప్రసాదించు. నిశ్చయంగా నీవే ప్రార్థనలను వినేవాడవు.

ఓ మా ప్రభూ! నీవు అవతరింప జేసిన సందేశాన్ని మేము విశ్వసించాము మరియు మేము ఈ సందేశహరుణ్ణి అనుసరించాము. కావున మమ్మల్ని సాక్షులలో వ్రాసుకో!

ఓ మా ప్రభూ! మా పాపాలను, మా వ్యవహారాలలో మేము మితిమీరి పోయిన వాటిని క్షమించు మరియు మా పాదాలకు స్థైర్యాన్ని ప్రసాదించు మరియు సత్యతిరస్కారులకు ప్రతికూలంగా మాకు విజయాన్ని ప్రసాదించు.

ఓ మా ప్రభూ! నీవు దీనిని వ్యర్థంగా సృష్టించలేదు, నీవు సర్వలోపాలకు అతీతుడవు, మమ్మల్ని నరకాగ్ని శిక్ష నుండి కాపాడు.

ఓ మా ప్రభూ! నీవు ఎవడిని నరకాగ్నిలో పడవేస్తావో వాస్తవంగా వానిని నీవు అవమానపరిచావు. మరియు దుర్మార్గులకు సహాయకులు ఎవ్వరూ ఉండరు.

ఓ మా ప్రభూ! నిశ్చయంగా, మేము: 'మీ ప్రభువును విశ్వసించండి.' అని విశ్వాసం వైపుకు పిలిచే అతని (ముహమ్మద్) యొక్క పిలుపు విని విశ్వసించాము. ఓ మా ప్రభూ! మా పాపాలను క్షమించు మరియు మాలో ఉన్న చెడులను మా నుండి తొలగించు మరియు పుణ్యాత్ములతో (ధర్మనిష్ఠాపరులతో) మమ్మల్ని మరణింపజెయ్యి!

ఓ మా ప్రభూ! మరియు నీ ప్రవక్తల ద్వారా నీవు మాకు చేసిన వాగ్దానాలను పూర్తి చేయి మరియు తీర్పు దినమున మమ్మల్ని అవమాన పరచకు. నిశ్చయంగా, నీవు నీ వాగ్దానాలను భంగం చేయవు.

మా ప్రభూ! మాకు మేము అన్యాయం చేసుకున్నాము. మరియు నీవు మమ్మల్ని కరుణించకపోతే! మమ్మల్ని క్షమించకపోతే! నిశ్చయంగా, మేము నాశనమై పోయేవారమవుతాము.

ఓ మా ప్రభూ! మమ్మల్ని ఈ దుర్మార్గులతో చేర్చకు!

నాకు అల్లాహ్ చాలు! ఆయన తప్ప వేరే ఆరాధ్యనీయుడు లేడు! నేను ఆయననే నమ్ముకున్నాను. మరియు ఆయనే సర్వోత్తమ సింహాసనానికి (అర్ష్ కు) ప్రభువు.

ఓ మా ప్రభూ! మమ్మల్ని దుర్మార్గులకు పరీక్షా సాధనంగా చేయకు; మరియు మమ్మల్ని నీ కరుణతో అవిశ్వాసుల నుండి రక్షించు.

ఓ నా ప్రభూ! ఈ నగరాన్ని శాంతినిలయంగా ఉంచు! మరియు నన్నూ నా సంతానాన్నీ విగ్రహారాధన నుండి తప్పించు!

ఓ నా ప్రభూ! నన్ను మరియు నా సంతతి వారిని నమాజ్ స్థాపించే వారిగా చేయి. ఓ మా ప్రభూ! నా ప్రార్థనలను స్వీకరించు.

ఓ మా ప్రభూ! నన్నూ నా తల్లిదండ్రులను మరియు సమస్త విశ్వాసులను లెక్కల పరిష్కారం రోజు క్షమించు.

ఓ మా ప్రభూ! మాపై నీ కారుణ్యాన్ని ప్రసాదించు. మరియు మా వ్యవహారంలో మేము నీతిపరులమై ఉండేటట్లు మమ్మల్ని సరిదిద్దు!

ఓ నా ప్రభూ! నా హృదయాన్ని వికసింపజేయి, నా కార్యాన్ని సులభతరం చేయి.

ఓ నా ప్రభూ! నా జ్ఞానాన్ని వృద్ధి పరచు!

వాస్తవానికి నీవు (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు, నీవు సర్వలోపాలకు అతీతుడవు, నిశ్చయంగా, నేనే అపరాధులలోని వాడను.

ఓ నా ప్రభూ! నన్ను ఒంటరివానిగా (సంతానహీనునిగా) వదలకు. నీవే సర్వశ్రేష్ఠమైన వారసుడవు!

ఓ నా ప్రభూ! షైతానులు రేకెత్తించే కలతల నుండి (రక్షణ పొందటానికి) నేను నీ శరణు వేడుకుంటున్నాను మరియు ఓ నా ప్రభూ! వారు నా వద్దకు రాకుండా నేను నీ శరణు వేడుకుంటున్నాను.

ఓ మా ప్రభూ! మేము విశ్వసించాము, మమ్మల్ని క్షమించు మరియు మమ్మల్ని కరుణించు మరియు కరుణించేవారిలో నీవే అత్యుత్తముడవు!

ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నన్ను కరుణించు, కరుణించేవారిలో నీవే అత్యుత్తముడవు!

ఓ మా ప్రభూ! మా నుండి నరకపు శిక్షను తొలగించు. నిశ్చయంగా, దాని శిక్ష ఎడతెగని పీడన. నిజంగా, ఆ నివాసం మరియు నిలయం చెడ్డది.

ఓ మా ప్రభూ! మా సహవాసుల (అజ్వాజ్ ల) మరియు సంతానం ద్వారా మా కన్నులకు చల్లదనం ప్రసాదించు. మరియు మమ్మల్ని దైవభీతి గలవారికి నాయకులుగా (ఇమాములుగా) చేయి.

ఓ నా ప్రభూ! నీవు నన్ను - నాకూ మరియు నా తల్లిదండ్రులకు చూపిన అనుగ్రహాలకు - కృతజ్ఞత తెలిపేవానిగా మరియు నీకు నచ్చే సత్కార్యాలు చేసేవానిగా, ప్రోత్సాహపరచు. మరియు నన్ను నీ కారుణ్యంతో సద్వర్తనులైన నీ దాసులలో చేర్చుకో!

ఓ నా ప్రభూ! నాకు నేను అన్యాయం చేసుకున్నాను. కావున నన్ను క్షమించు!

ఓ నా ప్రభూ! నన్ను దుర్మార్గుల నుండి కాపాడు!

బహుశా, నా ప్రభువు నాకు సరైన మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తున్నాడు!

ఓ నా ప్రభూ! నీవు నాపై ఏ మేలును అవతరింపజేసినా, నేను దాని ఆవశ్యకత గలవాడనే!

(అతను ఇలా ప్రార్థించాడు): "ఓ నా ప్రభూ! నాకు సద్వర్తనుడైన (కుమారుణ్ణి) ప్రసాదించు!

ఓ నా ప్రభూ! నీవు, నాకూ మరియు నా తల్లిదండ్రులకూ ప్రసాదించిన అనుగ్రహాలకు నేను మీకు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి మరియు నీవు ఇష్టపడే సత్కార్యాలు చేయటానికి నాకు సద్బుద్ధిని ప్రసాదించు మరియు నా సంతానాన్ని కూడా సద్వర్తనులుగా చేయి. నిశ్చయంగా, నేను పశ్చాత్తాపంతో నీ వైపునకు మరలు తున్నాను. మరియు నిశ్చయంగా, నేను నీకు విధేయులైన (ముస్లింలైన) వారిలో ఒకడిని.

ఓ నా ప్రభూ! మేము నిన్నే నమ్ముకున్నాము మరియు నీ వైపునకే పశ్చాత్తాపంతో మరలుతున్నాము మరియు నీ వైపుకే మా గమ్యస్థానముంది.

ఓ మా ప్రభూ! మమ్మల్ని మరియు మాకంటే ముందు విశ్వసించిన మా సోదరులను క్షమించు. మరియు మా హృదయాలలో విశ్వాసుల పట్ల ద్వేషాన్ని కలిగించకు. ఓ మా

ప్రభూ! నిశ్చయంగా, నీవు చాలా కనికరించేవాడవు, అపార కరుణా ప్రదాతవు!

ఓ మా ప్రభూ! మమ్మల్ని సత్యతిరస్కారుల కొరకు పరీక్షా సాధనంగా చేయకు మరియు ఓ మా ప్రభూ! మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా కేవలం, నీవే సర్వశక్తిమంతుడవు, మహా వివేచనాపరుడవు.

ఓ మా ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణం చేయి మరియు మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా, నీవే ప్రతిదీ చేయగల సమర్థుడవు!

## రెండవది : సున్నతుల నుండి దుఆలు:

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ النَّارِ وَعَذَابِ النَّارِ، وَفِتْنَةِ الْقَبْرِ، وَعَذَابِ الْقَبْرِ، وَشَرِّ فِتْنَةِ الْغِنَى، وَشَرِّ فِتْنَةِ الْفَقْرِ.

ఓ అల్లాహ్ నేను నరకాగ్ని యొక్క ఉపద్రవము నుండి, నరకాగ్ని యాతన నుండి, సమాధి ఉపద్రవము నుండి, సమాధి యాతన నుండి, ఐశ్వర్యము యొక్క ఉపద్రవపు కీడు నుండి మరియు పేదరికం యొక్క ఉపద్రవపు కీడు నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّالِ.

ఓ అల్లాహ్ నేను మసీహుద్దజ్జాల్ ఉపద్రవపు కీడు నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ اغْسِلْ قَلْبِي بِمَاءِ الثَّلْجِ وَالْبَرَدِ، وَنَقِّ قَلْبِي مِنَ الْخَطَايَا كَمَا نَقَّيتَ الثَّوْبَ الأَبْيَضَ مِنَ الدَّنَسِ، وَبَاعِدْ بَيْنِي وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ.

ఓ అల్లాహ్! నా హృదయాన్ని మంచు, నీరు మరియు వడగండ్లతో కడిగివేయుము, మరియు తెల్లని వస్త్రం నుండి మరకలను తొలగించినట్లు నా హృదయాన్ని పాపాల నుండి శుభ్రపరచుము. ఓ అల్లాహ్! మీరు తూర్పును పశ్చిమం నుండి వేరు చేసినట్లుగా, నా పాపాల నుండి నన్ను వేరు చేయుము.

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْكَسَلِ وَالْهَرَمِ وَالْمَأْثَمِ وَالْمَغْرَمِ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ కసలి వల్ హరమి వల్ మాథమ్ వల్ మఘ్రమి)). ఓ అల్లాహ్ నేను అలసత్వం నుంచి, వృద్ధాప్యం నుంచి, పాపం నుంచి, అప్పు నుంచి నీతో ఆశ్రయం కోరుతున్నాను.

اللَّهمَّ إِنِّي أَعُوذ بِك مِنَ الْعَجْزِ وَالْكَسَل، وَالْجُبْن وَالْهَرَم وَالْبُخْل، وَأَعُوذ بِك مِنْ عَذَاب الْقَبْر، وَمِنْ شَرّ فِتْنَة الْمَحْيَا وَالْمَمَات.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ అజ్-జీ, వల్ కసలి, వల్ జుబ్నీ, వల్ హరమి, వల్ బుఖ్లి, వ అఊజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి, వ మిన్ షర్రి ఫిత్నతిల్ మహ్యా వల్-మమాతి)). ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నిస్సహాయత,సోమరితనం,పిరికితనం,వృద్ధాప్యం మరియు పిసినారితనం నుండి నీతో శరణమును కోరుతున్నాను. మరియు సమాధి యాతన నుండి,జీవన్మరణాల ఉపద్రవాల కీడు నుండి నీతో నేను శరణమును కోరుతున్నాను.

اللَّهم إني أَعوذُ بكَ مِنْ جَهْدِ الْبَلاءِ، وَدَرَكِ الشَّقَاءِ، وَسُوءِ الْقَضاءِ، وَشَمَاتَةِ الأَعْدَاءِ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మిన్ జహ్దిల్ బలాఇ, వ దరకిష్ షకాఇ, వ సూవిల్ ఖదాఇ, వ షమాతతిల్ అ'దాఇ)). ఓ అల్లాహ్ నిస్సందేహంగా నేను కష్టములోని బాధ నుండి,దురదృష్టము నోకడము నుండి,చెడు తీర్పు నుండి మరియు శత్రువుల ఆనందము నుండి శరణు కోరుకుంటున్నాను

اللَّهمَّ أَصْلِحْ لِي دِينِي اَلَّذِي هُوَ عِصْمَةُ أَمْرِي، وَأَصْلِحْ لِي دُنْيَايَ اَلَّتِي فِيهَا مَعَاشِي، وَأَصْلِحْ لِي آخِرَتِي اَلَّتِي إِلَيْهَا مَعَادِي، وَاجْعَلِ اَلْحَيَاةَ زِيَادَةً لِي فِي كُلِّ خَيْرٍ، وَاجْعَلِ اَلْمَوْتَ رَاحَةً لِي مِنْ كُلِّ شَرٍّ.

((అల్లాహుమ్మ అస్లిహ్ లీ దీనీ అల్లజీ హువ ఇస్మతు అమ్రీ, వ అస్లిహ్ లీ దున్యాయ అల్లతీ ఫీహా మఆషీ, వ అస్లిహ్ లీ ఆఖిరతీ అల్లతీ ఇలైహా మఆదీ, వజ్అలిల్ హయాత జియాదతన్ లీ ఫీ కుల్లి ఖైరిన్, వజ్ అలిల్ మౌత రాహతన్ లీ మిన్ కుల్లి షర్రిన్.)) ఓ అల్లాహ్! నా ధర్మాన్ని (నా ధర్మానుసరణను) నా కొరకు సరిచేయి - ఎందులోనైతే నా రక్షణ ఉన్నదో; మరియు నా ఈ ప్రపంచాన్ని సరిచేయి - ఎందులోనైతే నా జీవనం ఉన్నదో; మరియు శుభప్రదమైన ప్రతి దానిలోనూ నా జీవనాన్ని పొడిగించు; మరియు వినాశనాన్ని కలిగించే ప్రతి దానిలోనూ మరణాన్ని నాకు ప్రశాంతత కలిగించే దానిలా చేయి”.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ الْهُدَى، وَالتُّقَى، وَالْعَفَافَ، وَالْغِنَى.

((అల్లాహుమ్మ ఇన్ని అస్ అలుకల్ హుదా,వత్తుఖా,వల్ అఫాఫ,వల్ ఘినా)) ఓ అల్లాహ్ నిశ్చయంగా నిన్ను నేను మార్గదర్శనాన్ని,దైవభీతిని,రక్షణని మరియు,కలిమిని (సంతృప్తిని) అర్ధిస్తున్నాను.

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْعَجْزِ وَالْكَسَلِ، وَالْجُبْنِ وَالْبُخْلِ، وَالْهَرَمِ وَعَذَابِ الْقَبْرِ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ అజ్-జీ వల్ కసలి, వల్ జుబ్ని వల్ బుఖ్లి, వల్ హరమి వ అజాబిల్ ఖబ్రి.)) ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నిస్సహాయత,సోమరితనం,పిరికితనం,వృద్ధాప్యం మరియు పిసినారితనం నుండి, మరియు సమాధి యాతన నుండి, నీతో శరణమును కోరుతున్నాను.

اللَّهمَّ آتِ نَفْسِي تَقْوَاهَا، وَزَكِّهَا أَنْتَ خَيْرُ مَنْ زَكَّاهَا، أَنْتَ وَلِيُّهَا وَمَوْلاهَا.

ఓ అల్లాహ్ నా మనస్సుకు దాని భయభక్తులను ప్రసాదించు, దానిని పవిత్రం చేయువాడివి, నీవే దానిని పవిత్రం చేయగలవాడివి, నీవే దాని రక్షకుడు మరియు అధిపతి.

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عِلْمٍ لَا يَنْفَعُ، وَمِنْ قَلْبٍ لَا يَخْشَعُ، وَمِنْ نَفْسٍ لَا تَشْبَعُ، وَمِنْ دَعْوَةٍ لَا يُسْتَجَابُ لَهَا.

ఓ అల్లాహ్ నిస్సందేహంగా నేను నిష్ప్రయోజనకరమైన విద్య నుండి, దైవభీతి లేని హృదయం నుండి, ఆత్రం తీరని మనస్సు నుండి మరియు అంగీకరించబడని ప్రార్ధన నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ اهْدِنِي وَسَدِّدْنِي.

((అల్లాహుమ్మహ్దినీ వసద్దిద్నీ.)) ఓ అల్లాహ్ నాకు ఋజుమార్గాన్ని ప్రసాదించు మరియు దానిపై స్థిరపరుచు.

اللَّهمَّ إنِّي أَعُوذُ بِكَ مِنْ زَوَالِ نِعْمَتِك، وَتَحَوُّلِ عَافِيَتِكَ، وَفَجْأَةِ نِقْمَتِكَ، وَجَمِيعِ سَخَطِكَ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మిన్ జవాలి నిమతిక, వ తహవ్వులి ఆఫియతిక, వ ఫుజాఅతి నిఖ్మతిక, వ జమీయి సఖతిక.)) ఓ అల్లాహ్! (నా నుండి) నీ అనుగ్రహాలు, నీ ఆశీర్వాదాలు తొలగిపోవుట నుండి, మరియు (నాకు నీవు ప్రసాదించిన) సౌఖ్యము, క్షేమము మార్చివేయబడుట నుండి, మరియు హఠాత్తుగా నీ నుండి వచ్చిపడే విపత్తు నుండి, మరియు మొత్తంగా నీ ఆగ్రహం నుండి నిన్ను ఆశ్రయిస్తున్నాను, నీ శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ إنِّي أعُوذُ بِكَ مِنْ شَرِّ مَا عَمِلْتُ ومنْ شَرِّ مَا لَمْ أعْمَلْ.

ఓ అల్లాహ్ నిస్సందేహంగా నేను చేసిన చెడు నుండి మరియు నేను చేయని చెడు నుండి నేను నీతో శరణు వేడుకుంటున్నాను.

لَا إِلَهَ إِلَّا اللَّهُ، الْعَظِيمُ الْحَلِيمُ، لَا إِلَهَ إِلَّا اللَّهُ، رَبُّ الْعَرْشِ الْعَظِيمِ، لَا إِلَهَ إِلَّا اللَّهُ، رَبُّ السَّمَوَاتِ، وَرَبُّ الأَرْضِ، وَرَبُّ الْعَرْشِ الْكَرِيمِ.

అల్లాహ్ తప్ప వాస్తవ ఆరాధ్యదైవం లేడు ఆయన మహోన్నతుడు, ఉదాత్త హృదయం కలవాడు, అల్లాహ్ తప్ప వాస్తవ ఆరాధ్యదైవం లేడు ఆయన మహోన్నతమైన పీఠానికి అధిపతి, అల్లాహ్ తప్ప వాస్తవ ఆరాధ్యదైవం లేడు ఆయన ఆకాశములకు ప్రభువు

మరియు భూమికి ప్రభువు. మరియు మహోన్నతమైన పీఠమునకు అధిపతి.

اللَّهمَّ رَحْمَتَكَ أَرْجُو فَلَا تَكِلْنِي إِلَى نَفْسِي طَرْفَةَ عَيْنٍ، وَأَصْلِحْ لِي شَأْنِي كُلَّهُ لَا إِلَهَ إِلاّ أَنْتَ.

ఓ అల్లాహ్ నేను నీ కారుణ్యమును ఆశిస్తున్నాను కావున నీవు నన్ను కను రెప్పపాటు కూడా నా మనస్సుకు అప్పగించకు. మరియు నా కొరకు నా ప్రతీ పనిని తీర్చి దిద్దు,నీవు తప్ప సత్య ఆరాధ్యదైవం ఎవడూ లేడు.

اللَّهمَّ إِنِّي عَبْدُكَ، ابْنُ عَبْدِكَ، ابْنُ أَمَتِكَ، نَاصِيَتِى بِيَدِكَ، مَاضٍ فِيَّ حُكْمُكَ، عَدْلٌ فِيَّ قَضَاؤُكَ، أَسْأَلُكَ بِكُلِّ اسْمٍ هُوَ لَكَ سَمَّيْتَ بِهِ نَفْسَكَ، أَوْ عَلَّمْتَهُ أَحَدًا مِنْ خَلْقِكَ، أَوْ أَنْزَلْتَهُ في كِتَابِكَ، أَوِ اسْتَأْثَرْتَ بِهِ فِى عِلْمِ الْغَيْبِ عِنْدَكَ: أَنْ تَجْعَلَ الْقُرْآنَ رَبِيعَ قَلْبِي، وَنُورَ صَدْرِي، وَجِلَاءَ حُزْنِي، وَذَهَابَ هَمِّي.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీ దాసుడను, నీ దాసుడి కుమారుడను, నీ దాసిని కుమారుడను, నీ చేతిలో నా నుదుట ఉన్నది. నీ ఆదేశం నాపై నడుస్తున్నది. నా విషయంలో నీ తీర్పు న్యాయపూరితమైనది. నేను నీ ఆ నామములన్ని వేటినైతే నీవు నీ స్వయం కొరకు పెట్టుకున్నావో లేదా వాటిని నీ సృష్టిలోంచి ఎవరికైన నేర్పించావో లేదా వాటిని నీ గ్రంథంలో అవతరింపజేశావో లేదా నీ వద్ద అగోచర జ్ఞానంలో ఉంచుకోవటమును ఇష్టపడ్డావో వాటి ద్వారా నిన్ను అర్థిస్తున్నాను నీవు ఖుర్ఆన్ ను నా హృదయము యొక్క వసంతముగా, నా హృదయము యొక్క కాంతిగా చేయి మరియు నా దుఃఖమును, బాధను తొలగించేదిగా చేయి.

اللَّهمَّ مُصَرِّف الْقُلُوب صَرِّفْ قُلُوبنَا عَلَى طَاعَتك.

ఓ అల్లాహ్ హృదయాలను మరల్చే వాడా మా హృదయాలను నీ విధేయతపై మరల్చు.

يَا مُقَلِّبَ الْقُلُوبِ، ثَبِّتْ قَلْبِي عَلَى دِينِكَ.
((యా ముఖల్లిబల్ ఖులూబ్, సబ్బిత్ ఖల్బీ అలా దీనిక్.)) ఓ హృదయాలను మలిచే ప్రభువా ! నా హృదయాన్ని నీ ధర్మం పై దృఢపరుచు.

اللَّهمَّ إني أسألُكَ العَافِيَةَ في الدنيا والآخِرةِ.
ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను ఇహపరాలలో క్షేమమును నీతో అర్థిస్తున్నాను.

اللَّهمَّ أَحْسِنْ عَاقِبَتَنَا فِى الأُمُورِ كُلِّهَا، وَأَجِرْنَا مِنْ خِزْيِ الدُّنْيَا، وَعَذَابِ الآخِرَةِ.
ఓ అల్లాహ్ వ్యవహారములన్నింటిలో మా పర్యవసానమును మంచిగా చేయి మరియు ఇహలోక పరాభవము నుండి మరియు పరలోక శిక్ష నుండి మమ్మల్ని రక్షించు.

رَبِّ أَعِنِّي وَلا تُعِنْ عَلَيَّ، وَانْصُرْنِي وَلا تَنْصُرْ عَلَيَّ، وَامْكُرْ لِي، وَلا تَمْكُرْ عَلَيَّ، وَاهْدِنِي، وَيَسِّرِ الْهُدَى إِلَيَّ، وَانْصُرْنِي عَلَى مَنْ بَغَى عَلَيَّ.
((రబ్బి అయిన్నీ వలా తుయిన్ అలయ్య, వన్ సుర్ నీ, వలా తన్సుర్ అలయ్య, వమ్ కుర్ లీ, వలా తంకుర్ అలయ్య, వహ్దినీ, వ యస్సిరిల్ హుదా ఇలయ్య, వన్ సుర్ నీ అలా మన్ బగా అలయ్య.)) ఓ అల్లాహ్ నాకు సహాయం చేయి,నా వ్యతిరేకులకు సహాయపడకు,నాకు మద్దతు ఇవ్వు నా వ్యతిరేకులకు మద్దతు ఇవ్వకు,నా కొరకు ప్రణాళిక చేయి నా వ్యతిరేకుల ప్రణాళికలు

నష్టపరుచు,నాకు సన్మార్గం ప్రసాదించు మరియు సన్మార్గ సాధన నా కొరకు సులభ పరుచు,నన్ను పీడించే వాడికి వ్యతిరేఖంగా నాకు సహాయపడు.

رَبِّ اجْعَلْنِي لَكَ شَكَّارًا، لَكَ ذَكَّارًا، لَكَ رَهَّابًا، لَكَ مِطْوَاعًا، إِلَيْكَ مُخْبِتًا، أَوَّاهًا مُنِيبًا.

ఓ నా ప్రభూ! నన్ను నీకు కృతజ్ఞుడిగా, నీకు జపించేవాడిగా, నీకు భయపడేవాడిగా, నీకు విధేయునిగా, నీకోసం దుఖించేవాడిగా, నీ వైపు మరలే దాసుడిగా చేయి.

رَبِّ تَقَبَّلْ تَوْبَتِي، وَاغْسِلْ حَوْبَتِي، وَأَجِبْ دَعْوَتِي، وَثَبِّتْ حُجَّتِي، وَاهْدِ قَلْبِي، وَسَدِّدْ لِسَانِي، وَاسْلُلْ سَخِيمَةَ قَلْبِي.

((రబ్బి తఖబ్బల్ తౌబతీ, వగ్సిల్ హౌబతీ వ అజిబ్ దావతీ, వ సబ్బిత్ హుజ్జతీ, వహ్ది ఖల్బీ వ సద్దిద్ లిసానీ, వస్లుల్ సఖీమత ఖల్బీ.)) ఓ నా ప్రభూ ! నా తౌబా ఆమోదించు,నా తప్పులు కడిగేయి,నా దూఆలు ఆమోదించు,నా హృదయాన్ని ఋజుమార్గం పై దృడపరుచు,నా నాలుకను సంస్కరించి దృడపరుచు,నా ఆధారాలను రుజువులకు బలం చేకూర్చు,నా హృదయాన్ని అసూయ,ద్వేషాల నుండి స్వచ్ఛపరుచు.

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ شَرِّ سَمْعِي، وَمِنْ شَرِّ بَصَرِي، وَمِنْ شَرِّ لِسَانِي، وَمِنْ شَرِّ قَلْبِي، وَمِنْ شَرِّ مَنِيِّي.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నా చెవుల కీడు నుండి, నా కళ్ళ కీడు నుండి, నా నాలుక కీడు నుండి, నా హృదయము యొక్క కీడు

నుండి మరియు నా మర్మాంగము యొక్క కీడు నుండి నీ శరణు వేడుకుంటున్నాను[1].

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْبَرَصِ، وَالْجُنُونِ، وَالْجُذَامِ، وَمِنْ سَيِّئِ الأَسْقَامِ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ బరసి, వల్ జునూని, వల్ జుజామి, వ మిన్ సయ్యియ్'అల్ అస్కామ్.)) ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను తెల్లమచ్చల వ్యాధి నుండి, ఉన్మాదం నుండి, కుష్ఠు వ్యాధి నుండి[2] ఇంకా ఇతర దుర్భర రోగాల బారి నుండి నీ శరణు వేడుతున్నాను

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ مُنْكَرَاتِ الْأَخْلَاقِ وَالْأَعْمَالِ وَالْأَهْوَاءِ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను చెడు గుణాల నుండి, చెడు చేష్టల నుండి, చెడు కోరికల నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ إِنَّكَ عُفُوٌّ كَرِيمٌ تُحِبُّ الْعَفْوَ فَاعْفُ عَنِّي.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నీవు మన్నించేవాడివి ఉదారమైనవాడివి,మన్నింపును నీవు ఇష్టపడుతావు కావున నీవు నన్ను మన్నించు.

---

[1] ముజహిరీ గారు ఇలా అన్నారు: "అంటే నా వీర్యం నన్ను అధిగమించకుండా, నేను జినాలో పడకుండా మరియు నిషేధితులను చూడకుండా ఉండటం." (ఖవ్వతు అల్ ముఘ్తధీ అలా జామిఅతు తిర్మిజీ (2/860))

[2] ప్రసిద్ధ వ్యాధి మాంసాన్ని తినేసి, విరజిమ్ముతుంది. అల్లాహ్ తాలా మనల్ని దాని నుండి రక్షించుగాక. (ఇబ్న్ రస్లాన్ యొక్క షరహ్ సునన్ అబూ దావూద్ 7/411)

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ فِعْلَ الْخَيْرَاتِ، وَتَرْكَ الْمُنْكَرَات، وَحُبَّ الْمَسَاكِينِ، وَأَنْ تَغْفِرَ لِي وَتَرْحَمَنِي، وَإِذَا أَرَدْتَ فِتْنَةً في قَوْمٍ فَتَوَفَّنِي غَيْرَ مَفْتُونٍ، وَأسْأَلُكَ حُبَّكَ، وَحُبَّ مَنْ يُحِبُّكَ، وَحُبَّ عَمَلٍ يُقَرِّبُنِي إِلَى حُبِّكَ.

((అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఫీలల్ ఖైరాత్'వ తర్కల్ మున్కరాత్'వ హుబ్బల్ మసాకీన్,వ అన్ తగ్ఫిర్ లీ వ తర్హంనీ ,వ ఇజా అరద్'త ఫిత్నత ఫీ ఖౌమిన్ ఫ తవఫ్ఫనీ గైర మఫ్తూన్'వ అస్ అలుక హుబ్బక వ హుబ్బ మన్ యుహిబ్బుక ,వ హుబ్బ అమలిన్ యుఖర్రిబునీ ఇలా హుబ్బిక.)) ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను మంచి పనులను చేయటమును,దుష్కార్యలను వదిలివేయటమును,నిరుపేదలను ప్రేమించటమును,నీవు నన్ను మన్నించి నాపై దయచూపటమును నీతో అర్థిస్తున్నాను. మరియు నీవు ఏ జాతినైన పరీక్షించదలచినప్పుడు నన్ను పరీక్షకు గురి చేయకుండానే నాకు మరణమును ప్రసాదించు. మరియు నేను నిన్ను ఇష్టపడటమును,నిన్ను ఇష్టపడేవారిని ఇష్టపడటమును మరియు నీ ఇష్టతకు నన్ను దగ్గర చేసే ఆచరణను ఇష్టపడటమును నీతో అర్థిస్తున్నాను.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ مِنَ الْخَيْرِ كُلِّهِ: عَاجِلِهِ وَآجِلِهِ، مَا عَلِمْتُ مِنْهُ وَمَا لَمْ أَعْلَمْ، وَأَعُوذُ بِكَ مِنَ الشَّرِّ كُلِّهِ، عَاجِلِهِ وَآجِلِهِ، مَا عَلِمْتُ مِنْهُ وَمَا لَمْ أَعْلَمْ.

((అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఖైరి కుల్లిహి, ఆ'జిలిహి వ ఆజిలిహి, మా అలింత మిన్హు వ మాలం, అ'అలం; వ అఊజుబిక మిన్ షర్రి కుల్లిహి, ఆ'జిలిహి వ ఆజిలిహి, మా అలింత మిన్హు వ మాలం, అ'అలం.)) ఓ అల్లాహ్! నేను ప్రతి శుభాన్ని ప్రసాదించమని

నిన్ను అడుగుతున్నాను, అది త్వరగా (సమీప భవిష్యత్తులో) రాబోయేదైనా, లేక ఆలస్యంగా రాబోయేదైనా, దానిని గురించిన జ్ఞానము నాకు ఉన్నా, లేకపోయినా; మరియు ప్రతి చెడు నుండి, ప్రతి కీడు నుండి, వినాశం కలిగించే ప్రతి దాని నుండి నీ రక్షణ కోరుతున్నాను, అది త్వరగా (సమీప భవిష్యత్తులో) రాబోయేదైనా, లేక ఆలస్యంగా రాబోయేదైనా, దానిని గురించిన జ్ఞానము నాకు ఉన్నా, లేకపోయినా.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ خَيْرِ مَا سَأَلَكَ عَبْدُكَ وَنَبِيُّكَ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا عَاذَ بِهِ عَبْدُكَ وَنَبِيُّكَ.

((అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఖైరి మా సఅలక అబ్దుక వ నబియ్యుక, వ అఊజుబిక మిన్ షర్రి మా అజాబిహి అబ్దుక వ నబియ్యుక.)) ఓ అల్లాహ్! నీ దాసుడైన ప్రవక్త నీ వద్ద ఏ మంచి కోసం ప్రార్థించాడో, నేను కూడా ఆ మంచిని నిన్ను అడుగుతున్నాను. నీ దాసుడైన ప్రవక్త ఏ దుష్టత నుండి నీ వద్ద శరణు కోరాడో, ఆ దుష్టత నుండి నేను నీ దగ్గర శరణు కోరుతున్నాను.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ اَلْجَنَّةَ، وَمَا قَرَّبَ إِلَيْهَا مِنْ قَوْلٍ أَوْ عَمَلٍ، وَأَعُوذُ بِكَ مِنَ النَّارِ، وَمَا قَرَّبَ مِنْهَا مِنْ قَوْلٍ أَوْ عَمَلٍ، وَأَسْأَلُكَ أَنْ تَجْعَلَ كُلَّ قَضَاءٍ قَضَيْتَهُ لِي خَيْرًا.

ఓ అల్లాహ్! నాకు స్వర్గం ప్రసాదించమని మరియు దానికి చేరువ చేసే మాటలు మరియు ఆచరణల కొరకు నిన్ను అడుగుతున్నాను; మరియు నరకాగ్ని నుండి నీ రక్షణ కోరుతున్నాను మరియు దానికి చేరువ చేసే మాటలు మరియు ఆచరణలనుండి కూడా. మరియు

నీవు నా కొరకు నిర్ణయించిన ప్రతి ఉత్తర్వును, నా కొరకు మంచిదిగా చేయమని నేను నిన్ను అడుగుతున్నాను.

اللَّهمَّ احْفَظنِي بالإِسْلَامِ قائِماً، واحْفَظْنِي بالإِسْلَامِ قاعِداً، واحْفَظنِي بالإِسْلَامِ راقِداً، ولا تُشْمِتْ بِي عَدُوّاً ولا حاسِداً.

ఓ అల్లాహ్ ఇస్లాంతో(ద్వారా) నన్ను రక్షించు నిలబడి ఉండగా, మరియు ఇస్లాంతో నన్ను రక్షించు కూర్చుని ఉండగా, మరియు ఇస్లాంతో నన్ను రక్షించు పడుకుని ఉండగా, ఏ శత్రువుకి గాని అసూయపరుడికిగానీ నాపై నవ్వే అవకాశం ఇవ్వకు.

اللَّهمَّ إِنِّي أسْأَلُكَ مِنْ كُلِّ خَيْر خزائِنُهُ بِيَدِكَ، وأعُوذُ بِكَ مِنْ كُلِّ شَرَ خَزَائِنُهُ بِيَدِكَ.

((అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ కుల్లి ఖైర్ ఖజాయినుహు బియదిక, వ అఊజుబిక మిన్ కుల్లి షర్ర ఖజాయినుహు బియదిక))

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను ప్రతీ మేలును నీతో అర్థిస్తున్నాను దాని కోశములు నీ చేతిలోనే ఉన్నాయి మరియు నేను ప్రతీ కీడు నుండి నీతో శరణు వేడుకుంటున్నాను దాని కోశములు నీ చేతిలోనే ఉన్నాయి.

اللَّهمَّ اقْسِمْ لَنَا مِنْ خَشْيَتِكَ مَا يَحُولُ بَيْنَنَا وَبَيْنَ مَعَاصِيكَ، وَمِنْ طَاعَتِكَ مَا تُبَلِّغُنَا بِهِ جَنَّتَكَ، وَمِنَ الْيَقِينِ مَا تُهَوِّنُ عَلَيْنَا مَصَائِبَ الدُّنْيَا.

ఓ అల్లాహ్ మాకు, నీ అవిధేయతకు మధ్య నీవు దేనితోనైతే అడ్డుకుంటావో ఆ నీ భయమును, దేనితో నైతే నీవు మమ్మల్ని స్వర్గమునకు చేరవేస్తావో ఆ నీ విధేయతను, దేనితోనైతే నీవు ఇహలోక ఆపదలను మాపై శులభతరం చేస్తావో ఆ నమ్మకమును మాకు ప్రసాదించు.

اللَّهمَّ مَتِّعْنَا بأسْمَاعِنا، وَأَبْصَارِنَا، وقُوَّتِنَا مَا أحْيَيْتَنَا، وَاجْعَلْهُ الوارثَ مِنَّا[4]، وَاجْعَلْ ثَأرَنَا عَلَى مَنْ ظَلَمَنَا، وَانْصُرْنَا عَلَى مَنْ عَادَانَا، وَلَا تَجْعَلْ مُصيبَتَنَا فِي دِينِنَا، وَلَا تَجْعَلِ الدُّنْيَا أَكْبَرَ هَمِّنَا، وَلَا مَبْلَغَ عِلْمِنَا، وَلَا تُسَلِّطْ عَلَيْنَا مَنْ لَا يَرْحَمُنَا.

ఓ అల్లాహ్ మాకు మా చెవుల ద్వారా, మా కళ్ళ ద్వారా, మా శక్తుల ద్వారా ప్రయోజనం కలిగించు, నీవు మమ్మల్ని ఎప్పటి వరకు జీవింపజేసి ఉంచుతావో అప్పటి వరకు. మరియు దానిని మా తరుపు నుండి వారసునిగా చేయి. మరియు మమ్మల్ని హింసించిన వారితో మా తరుపు నుండి ప్రతీకారము తీసుకో. మరియు మాతో శతృత్వం చేసిన వారికి వ్యతిరేకంగా మాకు సహాయం చేయి. మరియు మా ధర్మం విషయంలో మమ్మల్ని పరీక్షించకు. మరియు ప్రపంచమును మా పెద్ద లక్ష్యముగా, మా జ్ఞానమునకు ముగింపుగా చేయకు. మరియు మా పై దయ చూపనివారికి మాపై ఆధిక్యతను ప్రసాదించకు.[1]

اللَّهمَّ إني أَعوذ بك من الجُبْنِ، وأعُوذُ بك من البُخْلِ، وأَعوذُ بك أنْ أُرَدَّ إِلى أرذَلِ العُمر، وأعوذُ بك من فِتْنَةِ الدّنيا وعَذَابِ القَبْرِ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను పిరికితనం నుండి నీతో శరణం వేడుకుంటున్నాను, మరియు పిసినారితనం నుండి నీతో శరణం వేడుకుంటున్నాను. మరియు నేను నిష్ప్రయోజనమైన వయస్సుకు మరలించబడటం నుండి నీతో శరణు

[1] అర్థం: మరణ సమయం వరకు మిగతా అవయవాలు బలహీనపడిన తర్వాత కూడా మా చెవులు మరియు కళ్ళ శక్తిని మాకు కాపాడి ఉంచు. మఫాతీహ్ ఫీ షర్హి మసాబీహ్ (3/ 248)

వేడుకుంటున్నాను. మరియు ఇహలోక పరీక్ష నుండి, సమాధి శిక్ష నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ اغْفِرْ لِي خَطِيئَتِي، وَجَهْلِي، وَإِسْرَافِي فِي أَمْرِي، وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّي، اللَّهمَّ اِغْفِرْ لِي جِدِّي، وَهَزْلِي، وَخَطَئِي، وَعَمْدِي، وَكُلُّ ذَلِكَ عِنْدِي.

((అల్లాహుమ్మగ్ఫిర్లీ ఖతీఅతీ, వ జహ్లీ, వ ఇస్రాఫీ ఫీ అమ్రీ, వమా అంత ఆలము బిహీ మిన్నీ, అల్లాహుమ్మగ్ఫిర్లీ జిద్దీ, వ హజ్లీ, వ ఖతయీ, వ అమ్'దీ, వ కుల్లు జాలిక ఇన్దీ.)) ఓ అల్లాహ్ నా కొరకు నా పాపమును,నా అజ్ఞానమును,నా వ్యవహారములో నేను చేసిన అతిని,నాకన్న నీకు బాగా తెలిసిన వాటిని మన్నించు. ఓ అల్లాహ్ నేను హాస్యముగా చేసిన పాపమును,ఖచ్చితంగా చేసిన పాపమును,నా తప్పిదమును, కావాలని చేసిన దాన్ని నా కొరకు మన్నించు. ఇవన్ని నా వద్ద ఉన్నవి.

اللَّهمَّ اغْفِرْ لِي، وَارْحَمْنِي، وَاهْدِنِي، وَعَافِنِي، وَارْزُقْنِي.

ఓ అల్లాహ్ నన్ను మన్నించు, నా పై దయ చూపు, నాకు సన్మార్గం చూపించు, నాకు సౌఖ్యమును ప్రసాదించు, నాకు ఆహారోపాధిని ప్రసాదించు.

اللَّهمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي ظُلْمًا كَثِيرًا، وَلَا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ، فَاغْفِرْ لِي مَغْفِرَةً مِنْ عِنْدِكَ، وَارْحَمْنِي، إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ.

అల్లాహుమ్మ ఇన్నీ జలమ్తు నఫ్సీ జుల్మన్ కసీరన్, వలా యగ్ఫిరుజ్జునూబ ఇల్లా అన్త, ఫగ్ఫిర్లీ మగ్ఫిరత మ్మిన్ ఇందిక వర్హమ్నీ ఇన్నక అన్తల్ గఫూరుర్రహీమ్. (ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నా మనస్సుపై బాగా హింసకు పాల్పడ్డాను, నీవు తప్ప

పాపములను మన్నించే వాడు ఎవడూ లేడు, కావున నీవు నీ యందు నుండి నన్ను మన్నించు మరియు నాపై కరుణించు. నిశ్చయంగా నీవే మన్నించేవాడవు కరుణించేవాడవు.)

اللَّهمَّ لَكَ أَسْلَمْتُ، وَبِكَ آمَنْتُ، وَعَلَيْك تَوَكَّلْتُ، وَإِلَيْكَ أَنَبْتُ، وَبِكَ خَاصَمْتُ.

((అల్లాహుమ్మ లక అస్లంతు, వబిక ఆమంతు, వ అలైక తవక్కల్తు, వ ఇలైక అనబ్తు, వ బిక ఖాసమ్తు.)) ఓ అల్లాహ్! నేను నీపై విధేయత చూపాను, నీపై విశ్వాసమును కనబరిచాను, నీపై నమ్మకమును కలిగి ఉన్నాను, నీవైపు మరలాను, నీవు ప్రసాదించిన ఆధారాలతో వాదిస్తాను.

اللَّهمَّ إني أعُوذُ بعزَّتِكَ؛ لا إله إلاّ أَنْتَ أنْ تُضلَّني، أَنْتَ الحَيُّ الَّذِي لَا تَمُوتُ، وَالجِنُّ والإنْسُ يَمُوتُونَ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బి ఇజ్జతిక లా ఇలాహ ఇల్లా అంతా ఆన్తజిల్లనీ, అంతల్ హయ్యుల్లజీ లా యమూతు వల్ జిన్ను వల్ ఇన్సు యమూతూన్.)) ఓ అల్లాహ్! నిశ్చయంగా నీవు నన్ను అపమార్గమునకు లోను చేయటం నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను. నీవు తప్ప సత్య ఆరాధ్యుడు ఎవరూ లేరు. నీవు సదా జీవించి ఉండేవాడివి. నీవు మరణించవు. జిన్నులు, మానవులు మరణిస్తారు

اللَّهمَّ إنّي أسْأَلُكَ مُوجِبَاتِ رَحْمَتِكَ[5]، وَعَزَائِمَ مَغْفِرَتِكَ[6]، والسَّلامَةَ مِنْ كُلِّ إثْمٍ، والغَنِيمَةَ مِنْ كُلِّ بِرٍّ، والفَوْزَ بالجَنَّةِ، والنَّجَاةَ مِنَ النَّارِ.

((అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మూజిబాతీ రహ్మతీక వ అజాయిమ మగ్ఫిరతిక,వస్సలామత మిన్ కుల్లి ఇస్మి వల్ గనీమత

మిన్ కుల్లి బిర్ర్ ,వల్ ఫౌజు బిల్ జన్నహ్ ,వన్నజాత మినన్నార్.))

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీ కారుణ్యమును అనివార్యం చేసే వాటిని,నీ మన్నింపును తప్పనిసరి చేసే కారకాలను,ప్రతీ పాపము నుండి భద్రంగా ఉండటమును,ప్రతీ పుణ్యము నుండి లబ్ధి చెందటమును,స్వర్గముతో సాఫల్యం చెందటమును మరియు నరకము నుండి విముక్తి పొందటమును నీతో అర్ధిస్తున్నాను.[1][2]

اللَّهمَّ اغْفِرْ لِي ذَنْبِي، وَوَسِّعْ لِي فِي دَارِي، وَبَارِكْ لِي فِي رِزْقِي.

ఓ అల్లాహ్ నా పాపమును మన్నించు, మరియు నా కొరకు నా ఇంటిని విశాలపరచు మరియు నా ఆహారోపాధిలో శుభాలను కలిగించు.

اللَّهمَّ إنِّي أسْألُكَ مِنْ فَضْلِكَ وَرَحْمَتِكَ، فإنَّهُ لا يَمْلِكُها إلاّ أنْتَ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీ అనుగ్రహమును మరియు నీ కారుణ్యమును నీతో అర్ధిస్తున్నాను. ఎందుకంటే నీకు తప్ప ఎవరికీ వాటి అధికారము లేదు.

---

[1] (అజాయిమ్): అజీమా యొక్క బహువచనం, ఇది మనిషి సంకల్పించుకునే లక్షణం; అంటే: అది ఉద్దేశించబడినది, మనసు యొక్క ఉద్దేశ్యం మరియు దానిలో ఉన్న గంభీరత; అంటే, నీ క్షమాపణ పొందుటకు కారణమయ్యే లక్షణాలను నేను అడుగుతున్నాను. మఫతీహ్ ఫీ షరహ్ మసాబీహ్ (2/ 304)

[2] అంటే: నీ కృప నాకు లభించడానికి కారణమయ్యే చర్యలు, మాటలు మరియు గుణాలు. మిస్బాహ్ వివరణలో తాళం చెవులు (2/ 304)

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ التَّرَدِّي، وَالْهَدْمِ، وَالْغَرَقِ، وَالْحَرقِ، وَأَعُوذُ بِكَ أَنْ يَتَخَبَّطَنِي الشَّيْطَانُ عِنْدَ الْمَوْتِ، وَأَعُوذُ بِكَ أَنْ أَمُوتَ فِي سَبِيلِكَ مُدْبِرًا، وَأَعُوذُ بِكَ أَنْ أَمُوتَ لَدِيغًا.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో శరణు వేడుకుంటున్నాను ఎత్తైన ప్రదేశము నుండి క్రింద పడి మరణించటం నుండి, ఏదైన ఇల్లు లేదా గోడ నాపై కూలి మరణించటం నుండి, నీళ్ళలో మునిగి చావటం నుండి, మంటలో కాలి చావటం నుండి. మరణం సమయంలో షైతాను నన్ను ఎగనెత్తికొనిపోవుట నుండి నేను నీతో శరణు వేడుకుంటున్నాను. మరియు నేను నీ మార్గంలో పోరాటం చేస్తూ వీపు తిప్పి పారిపోతూ మరణించటం నుండి నీ శరణు వేడుకుంటున్నాను. మరియు నేను విష జంతువు కాటుకి గురి అయ్యి మరణించటం నుండి నీ శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ إِني أَعوذ بك من الجُوع، فإنه بِئْسَ الضَجيعُ، وأعوذ بك من الخِيانة، فإنها بِئْسَتِ البِطانةُ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మినల్ జౌయి, ఫ ఇన్నహూ బి'సా జజీవు, వ అఊజుబిక మినల్ ఖియానతి ఫ ఇన్నహా బి'సతిల్ బితాన')) ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో ఆకలి నుండి శరణు వేడుకుంటున్నాను. ఎందుకంటే అది అతి చెడ్డ స్నేహితుడు. మరియు నేను అవినీతి నుండి నీతో శరణు వేడుకుంటున్నాను ఎందుకంటే అది అతి చెడ్డ అంతరంగికుడు.

اللَّهمَّ إني أعُوذُ بِكَ مِنَ العَجْزِ، والْكَسَلِ، والجُبْنِ، والْبُخْلِ، والْهَرَمِ، والقَسْوَةِ، والغَفْلَةِ، والعَيْلَةِ[7]، والذِلَّةِ، والْمَسْكَنَةِ، وأعُوذُ بِكَ مِنَ الفَقْرِ، وَالكُفْرِ، والفُسُوقِ،

والشِّقَاقِ، والنِّفَاقِ، والسُّمْعَةِ، والرِّياءِ، وأعُوذُ بِكَ مِنَ الصَّمَمِ، والبَكَمِ، والْجُنُونِ، وَالْجُذَامِ، وَالْبَرَصِ، وَسَيِّئِ الأَسْقَامِ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ అజ్-జీ, వల్ కసలి, వల్ జుబ్ని, వల్ బుఖ్లి, వల్ హరమి, వల్ కస్వతి, వల్ గఫ్లతి, వల్ ఐలతి, వల్ దిల్లతి, వల్ మస్కనతి, వ అఊజు బిక మినల్ ఫఖ్రి, వల్ కుఫ్రి, వల్ ఫుసూకి, వల్ షిఖాఖి, వల్ నిఫాఖి, వల్ సుమ్అతి, వర్రియాయి, వ అఊజు బిక మిన స్సమ మి, వల్ బకమి, వల్ జునూని, వల్ జుజామి, వల్ బరసి, వ సయ్యిల్ అస్కామ్.)) ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో శరణు వేడుకుంటున్నాను నిస్సహాయత నుండి,సోమరితనం నుండి,పిరికితనం నుండి,పిసినారితనం నుండి,వృధాప్యం నుండి,క్రూరత్వం నుండి,నిర్లక్ష్యం నుండి,దీనత్వం నుండి,అవమానం నుండి,దారిద్ర్యం నుండి. మరియు నేను నీతో శరణు వేడుకుంటున్నాను పేదరికం నుండి,అవిశ్వాసం నుండి పాపం చేయటం నుండి,విభేదాల నుండి,కపటత్వం నుండి,పేరుప్రఖ్యాతలను ఆశించటం నుండి,ప్రదర్శనాబుద్ధి నుండి. మరియు నేను నీతో శరణు వేడుకుంటున్నాను చెవుడు నుండి,మూగతనం నుండి,ఉన్మాదం నుండి,కుష్ఠు వ్యాధి నుండి,బొల్లి వ్యాధి నుండి మరియు చెడ్డ రోగాల నుండి.[1]

---

[1] అల్ఈలతు : నిరుపేద. ముస్లిం యొక్క ప్రయోజనాల గురించిన ఉపదేశకుడు (1/ 279)

اللَّهمَّ إِنِّى أَعُوذُ بِكَ مِنَ الْفَقْرِ، وَالْقِلَّةِ، وَالذِّلَّةِ، وَأَعُوذُ بِكَ مِنْ أَنْ أَظْلِمَ أَوْ أُظْلَمَ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో పేదరికం నుండి, సంపద తగ్గిపోవటం నుండి, అవమానం నుండి శరణు వేడుకుంటున్నాను. మరియు నేను ఎవరినైనా హింసించటం లేదా నన్ను ఎవరైనా హింసించటం నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ إنِّي أعُوذُ بِكَ مِنْ جارِ السوءِ في دَارِ المُقامَةِ؛ فإنَّ جارَ البادِيَةِ يَتَحَوَّلُ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నివాస ప్రదేశములోని చెడ్డ పొరుగువాడి నుండి నీతో శరణు వేడుకుంటున్నాను. నిశ్చయంగా బయలు ప్రాంతంలోని పొరుగువారు మారుతూ ఉంటారు.

اللَّهمَّ إنِّي أَعُوذُ بِكَ مِنْ قَلْبٍ لَا يَخْشَعُ، وَمن نَفْسٍ لَا تَشْبَعُ، وَمن دُعَاءٍ لَا يُسْمَعُ، وَمن عِلْمٍ لَا يَنْفَعُ، اللَّهمَّ إنِّي أَعُوذُ بِكَ مِنْ هُؤُلَاءِ الأَرْبَعِ.

ఓ అల్లాహ్ నిస్సందేహంగా దైవభీతి లేని హృదయం నుండి, ఆత్రం తీరని మనస్సు నుండి, అంగీకరించబడని ప్రార్థన నుండి, నిష్ప్రయోజనకరమైన విద్య నుండి నీతో శరణు వేడుకుంటున్నాను. ఓ అల్లాహ్ నేను ఈ నాలుగింటి నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللَّهم إني إعوذُ بك من يومِ السوءِ، ومنْ ليلةِ السوءِ، ومنْ ساعة السوءِ، ومنْ صاحبِ السوءِ، ومنْ جارِ السوءِ في دارِ المُقامة.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను చెడు దినము నుండి, చెడు రాత్రి నుండి, చెడు ఘుడియ నుండి, చెడు స్నేహితుడి నుండి మరియు నివాస ప్రదేశంలోని చెడు పొరుగువాడి నుండి నీతో శరణు వేడుకుంటున్నాను.

اللّٰهم إني أسألك الجنة وأستجير بك من النار.
ఓ అల్లాహ్! నేను నీతో స్వర్గమును వేడుకుంటున్నాను మరియు నీతో నరకము నుండి రక్షణను కోరుకుంటున్నాను.

اللَّهمَّ فَقِّهني فِي الدِّينِ.
ఓ అల్లాహ్ ధర్మం విషయంలో నాకు అవగాహనను కలిగించు.

اللَّهمَّ إِنِّي أَعوذُ بِكَ أَنْ أُشْرِكَ بِكَ وَأَنَا أَعْلَمُ، وَأَسْتَغْفِرُكَ لِمَا لَا أَعْلَمُ.
ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను తెలిసీ కూడా నీతో సాటి కల్పించటం నుండి నీ శరణు వేడుకుంటున్నాను. మరియు తెలియక నేను చేసిన పాపము నుండి నీతో మన్నింపు వేడుకుంటున్నాను.

اللَّهمَّ انْفَعْنِي بِمَا عَلَّمْتَنِي، وَعَلِّمْنِي مَا يَنْفَعُنِي، وَزِدْنِي عِلْمًا.
ఓ అల్లాహ్ నీవు నాకు ప్రసాదించిన జ్ఞానం ద్వారా నాకు ప్రయోజనం కలిగించు. మరియు నాకు ప్రయోజనం కలిగించే జ్ఞానమును ప్రసాదించు. మరియు నా జ్ఞానమును పెంపొందించు.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ عِلْمًا نَافِعًا، وَرِزْقًا طَيِّبًا، وَعَمَلًا مُتَقَبَّلًا.
ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో ప్రయోజనకరమైన జ్ఞానమును,హలాల్ ఆహారోపాధిని,స్వీకరించబడే ఆచరణను వేడుకుంటున్నాను.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ يَا اللَّه بِأَنَّكَ الْوَاحِدُ الْأَحَدُ الصَّمَدُ الَّذِي لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ وَلَمْ يَكُنْ لَهُ كُفُوًا أَحَدٌ أَنْ تَغْفِرَ لِي ذُنُوبِي إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ.
ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీ ఆ గుణాలతో నిన్ను వేడుకుంటున్నాను ఓ అల్లాహ్ నీవు సంతానము లేని, సంతానముకాని, ఎవరూ సమానులు లేని ఒక్కడివి, ఏకైకుడివి,

నిరపేక్షాపరుడివి నీవు నా పాపములు మన్నించాలని. నిశ్చయంగా నీవు అమితంగా మన్నించేవాడివి, అనంత కరుణామయుడివి.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ بِأَنَّ لَكَ الْحَمْدَ، لَا إِلَهَ إِلَّا أَنْتَ، وَحْدَكَ لَا شَرِيكَ لَكَ الْمَنَّانُ يَا بَدِيعَ السَّمَوَاتِ وَالْأَرْضِ، يَا ذَا الْجَلَالِ وَالْإِكْرَامِ، يَا حَيُّ يَا قَيُّومُ، إِنِّي أَسْأَلُكَ الْجَنَّةَ وأَعُوذُ بِكَ مِنَ النَّارِ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీ యొక్క గుణముల ద్వారా నిన్ను వేడుకుంటున్నాను. నిశ్చయంగా స్తుతులన్నీ నీ కొరకే, నీవు తప్ప సత్య ఆరాధ్యదైవం లేడు [నీవు ఏకైకుడివి, నీకు ఎవరూ సాటి లేరు], బాగా ఉపకారం చేసే వాడివి, [ఓ] భూమ్యాకాశములను సృష్టించినవాడా, ఓ ఘనత, గౌరవం కలవాడా, ఓ సజీవుడా, ఓ అన్నింటికి మూలాధారుడా, నిశ్చయంగా నేను నీతో స్వర్గమును అర్ధిస్తున్నాను మరియు నీతో నరకము నుండి శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ بِأَنِّي أَشْهَدُ أَنَّكَ أَنْتَ اللَّه، لَا إِلَهَ إِلَّا أَنْتَ، اَلْأَحَدُ، اَلصَّمَدُ، اَلَّذِي لَمْ يَلِدْ، وَلَمْ يُولَدْ، وَلَمْ يَكُنْ لَهُ كُفُوًا أَحَدٌ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో వేడుకుంటున్నాను నిశ్చయంగా నీవే అల్లాహ్ నీవు తప్ప ఆరాధ్య దైవం లేడని, ఒక్కడివే అని, నిరపేక్షాపరుడివని, ఎవరిని కనలేదని మరియు ఆయన ఎవరికీ పుట్టలేదని, ఎవరూ ఆయనకు సరిసమానుడు లేడని నేను సాక్ష్యం పలకటం ద్వారా.

ربِّ اغْفِر لي وتُب عَليَّ، إنك أَنت التَّوَّابُ الغفورُ.

ఓ నా ప్రభూ నన్ను మన్నించు, నా తౌబాను ఆమోదించు. నిశ్చయంగా నీవే అమితంగా తౌబాను ఆమోదించేవాడివి, మన్నించేవాడివి.

اللَّهمَّ بِعِلْمِكَ الْغَيْب، وَقُدْرَتِكَ عَلَى الْخَلْقِ، أَحْيِنِي مَا عَلِمْتَ الْحَيَاةَ خَيْرًا لِي، وَتَوَفَّنِي إِذَا عَلِمْتَ الْوَفَاةَ خَيْرًا لِي.

ఓ అల్లాహ్! నీ అగోచర జ్ఞానంతో, సృష్టిరాసులపై ఉన్న నీ సామర్థ్యంతో నా కొరకు నీవు ఎప్పటి వరకు జీవనం మేలు అని భావిస్తావో అప్పటి వరకు నాకు జీవనమును ప్రసాదించు. మరియు నా కొరకు మరణం ఎప్పుడు మేలైనదని భావిస్తావో నాకు మరణమును ప్రసాదించు.

اللَّهمَّ أَسْأَلُكَ خَشْيَتَكَ فِي الْغَيْبِ وَالشَّهَادَةِ، وَأَسْأَلُكَ كَلِمَةَ الْحَقِّ فِي الرِّضَا وَالْغَضَبِ، وَأَسْأَلُكَ الْقَصْدَ فِي الْفَقْرِ وَالْغِنَى، وَأَسْأَلُكَ نَعِيمًا لَا يَنْفَدُ، وَأَسْأَلُكَ قُرَّةَ عَيْنٍ لَا تَنْقَطِعُ، وَأَسْأَلُكَ الرِّضَاءَ بَعْدَ الْقَضَاءِ، وَأَسْأَلُكَ بَرْدَ الْعَيْشِ بَعْدَ الْمَوْتِ، وَأَسْأَلُكَ لَذَّةَ النَّظَرِ إِلَى وَجْهِكَ، وَالشَّوْقَ إِلَى لِقَائِكَ فِي غَيْرِ ضَرَّاءَ مُضِرَّةٍ، وَلَا فِتْنَةٍ مُضِلَّةٍ.

ఓ అల్లాహ్! నీ యొక్క భీతి గోప్యంగానూ, బహిరంగంగానూ నాలో ఉండాలని నిన్ను వేడుచున్నాను. ప్రసన్నతలోనూ, కోపంలోనూ సత్యవచనమునే పలకాలని నిన్ను వేడుచున్నాను. పేదరికంలోనూ, ఐశ్వర్యవంతునిగా ఉన్నప్పుడు నేను మధ్యస్థంగా మెలగాలని నిన్ను వేడుచున్నాను. ఎన్నటికీ అంతం కాని అనుగ్రహాలు నిన్ను వేడుచున్నాను. ఎన్నటికీ అంతం కాని కంటి చలువను నిన్ను వేడుచున్నాను. నీ నిర్ణయాల పట్ల నేను సంతృప్తిగా ఉండాలని నిన్ను వేడుచున్నాను. మృత్యువు తరువాతి

జీవితపు చల్లదనాన్ని నిన్ను వేడుచున్నాను. నీ ముఖాన్ని చూడటంలో కలిగే మాధుర్యాన్ని వేడుచున్నాను. ఎలాంటి కష్టము కానీ, హాని కానీ లేని, మరియు పెడత్రోవ పట్టించే పరీక్ష లేనటువంటి, నిన్ను కలుసుకోవాలనే తపన గురించి వేడుచున్నాను.

اللَّهمَّ زَيِّنَّا بِزِينَةِ الْإِيمَانِ، وَاجْعَلْنَا هُدَاةً مُهْتَدِينَ.

ఓ అల్లాహ్ మమ్మల్ని విశ్వాసం యొక్క శోభతో అలంకరించు మరియు మమ్మల్ని సన్మార్గం చూపేవారిగా, సన్మార్గం పొందినవారిగా చేయి.

اللَّهمَّ ارْزُقْنِي حُبَّكَ، وَحُبَّ مَنْ يَنْفَعُنِي حُبُّهُ عِنْدَكَ

ఓ అల్లాహ్ నాకు నీ ఇష్టతను మరియు ఎవరి ఇష్టత అయితే నీవద్ద నా కొరకు ప్రయోజనం కలిగించునో అతని ఇష్టతను ప్రసాదించు.

اللَّهمَّ مَا رَزَقْتَنِي مِمَّا أُحِبُّ فَاجْعَلْهُ قُوَّةً لِي فِيمَا تُحِبُّ

ఓ అల్లాహ్ నేను ఇష్టపడేది ఏదైతే నీవు నాకు ప్రసాదించావో దానిని నీవు ఇష్టపడే వాటిని చేయటంలో నా కొరకు బలమును చేకూర్చేదిగా చేయి.

اللَّهمَّ وَمَا زَوَيْتَ عَنِّي مِمَّا أُحِبُّ فَاجْعَلْهُ فَرَاغًا لِي فِيمَا تُحِبُّ.

ఓ అల్లాహ్ నేను ఇష్టపడేది దేనినైతే నా నుండి ఆపివేసావో దానికి బదులుగా నీవు ఇష్టపడే కార్యాలను చేసే భాగ్యమును ప్రసాదించు.

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْجُبْنِ، وَالْبُخْلِ، وَسُوءِ الْعُمُرِ، وَفِتْنَةِ الصَّدْرِ، وَعَذَابِ الْقَبْرِ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను పిరికితనం నుండి, పిసినారితనం నుండి, చెడు వయస్సు నుండి, హృదయ పరీక్ష నుండి, సమాధి యాతన నుండి నీతో శరణం వేడుకుంటున్నాను.

اللَّهمَّ رَبَّ جِبْرَائِيلَ وَمِيكَائِيلَ، وَرَبَّ إِسْرَافِيلَ، أَعُوذُ بِكَ مِنْ حَرِّ النَّارِ، وَمِنْ عَذَابِ الْقَبْرِ.

ఓ అల్లాహ్ జిబ్రయీల్, మీకాయీల్ ప్రభువా, ఇస్రాఫీల్ ప్రభువా నేను నీతో నరకాగ్ని వేడి నుండి మరియు సమాధి యాతన నుండి శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ أَلْهِمْنِي رُشْدِي، وَأَعِذْنِي مِنْ شَرِّ نَفْسِي.

ఓ అల్లాహ్ నాకు మేలు చేకూర్చే విషయాలు నేర్పించు నా మనోవాంఛల కీడు నుండి రక్షించు.

اللَّهمَّ إِنِّي أَسْأَلُكَ عِلْمًا نَافِعًا، وَأَعُوذُ بِكَ مِنْ عِلْمٍ لَا يَنْفَعُ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను ప్రయోజనం కలిగించే జ్ఞానమును నీతో అర్థిస్తున్నాను. మరియు నీతో ప్రయోజనం కలిగించని జ్ఞానము నుండి శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ رَبَّ السَّمَوَاتِ السبع، وَرَبَّ الْأَرْضِ، وَرَبَّ الْعَرْشِ الْعَظِيمِ، رَبَّنَا وَرَبَّ كُلِّ شَيْءٍ، فَالِقَ الْحَبِّ وَالنَّوَى[8]، وَمُنْزِلَ التَّوْرَاةِ وَالْإِنْجِيلِ وَالْفُرْقَانِ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ كُلِّ شَيْءٍ أَنْتَ آخِذٌ بِنَاصِيَتِهِ، اللَّهمَّ أَنْتَ الْأَوَّلُ فَلَيْسَ قَبْلَكَ شَيْءٌ، وَأَنْتَ الْآخِرُ فَلَيْسَ بَعْدَكَ شَيْءٌ، وَأَنْتَ الظَّاهِرُ فَلَيْسَ فَوْقَكَ شَيْءٌ، وَأَنْتَ الْبَاطِنُ فَلَيْسَ دُونَكَ شَيْءٌ، اقْضِ عَنَّا الدَّيْنَ، وَأَغْنِنَا مِنَ الْفَقْرِ.

ఓ అల్లాహ్ సప్తాకాశముల ప్రభువా, భూమి యొక్క ప్రభువా, గొప్ప సింహాసనానికి అధిపతి, మా ప్రభూ, ప్రతీ వస్తువు యొక్క ప్రభూ, విత్తనమును, టెంకను చీల్చేవాడా, తౌరాతును, ఇంజీలును,

ఖుర్ఆన్ ను అవతరింపజేసినవాడా నేను నీవు నుదుటను పట్టుకున్న ప్రతీ వస్తువు యొక్క కీడు నుండి నీతో శరణు వేడుకుంటున్నాను. ఓ అల్లాహ్ నీవే మొదటివాడివి నీకన్నా ముందు ఏ వస్తువు లేదు. నీవే చివరివాడివి నీ తరువాత ఏదీ లేదు, నీవే బహిరంగమైనవాడివి నీపై ఏదీ లేదు, నీవు గోప్యమైనవాడివి నీ నుండి ఏదీ గోప్యంగా లేదు. నీవు మా నుండి రుణము యొక్క భారమును దించు మరియు మమ్మల్ని పేదవారి నుండి ధనికులుగా చేయి.[1]

اللَّهمَّ أَلِّفْ بَيْنَ قُلُوبِنَا، وَأَصْلِحْ ذَاتَ بَيْنِنَا، وَاهْدِنَا سُبُلَ السَّلَامِ، وَنَجِّنَا مِنْ الظُّلُمَاتِ إِلَى النُّورِ، وَجَنِّبْنَا الْفَوَاحِشَ وَالْفِتَنَ، مَا ظَهَرَ مِنْهَا، وَمَا بَطَنَ، وَبَارِكْ لَنَا فِي أَسْمَاعِنَا، وَأَبْصَارِنَا، وَقُلُوبِنَا، وَأَزْوَاجِنَا، وَذُرِّيَّاتِنَا، وَتُبْ عَلَيْنَا إِنَّك أَنْتَ التَّوَّابُ الرَّحِيمُ، وَاجْعَلْنَا شَاكِرِينَ لِنِعَمِك، مُثْنِينَ بِهَا عَلَيْكَ، قَابِلِينَ لهَا، وَأَتِمْها عَلَيْنَا.

ఓ అల్లాహ్ మా హృదయముల మధ్య జోడించు, మా పరస్పర వ్యవహారములను చక్కదిద్దు, మాకు శాంతి మార్గములను చూపించు, మమ్మల్ని చీకటుల నుండి వెలుగు వైపు రక్షించు, బహిరంగమైన, గోప్యమైన అశ్లీల కార్యాల నుండి మరియు విపత్తుల నుండి మమ్మల్ని రక్షించు, మా కొరకు మా చెవులలో, మా కళ్ళలో, మా హృదయాలలో, మా భార్యలలో, మా సంతానములో శుభాలను ప్రసాదించు, మా తౌబాను ఆమోదించు, నిశ్చయంగా

[1] అంటే: గింజను విభజించి, దానిలో నుండి మొలకలు వస్తాయి, మరియు గింజ: దానిలో నుండి తాటి చెట్టు వస్తుంది. ముస్లిం పుస్తక సారాంశం నుండి క్లిష్టమైన విషయాలను అర్థం చేసుకోవడం (7/ 41)

నీవు అమితంగా తౌబా స్వీకరించేవాడివి, అపారంగా కరుణించేవాడివి, మరియు మమ్మల్ని నీ అనుగ్రహాల వలన కృతజ్ఞత చూపే వారిగా, వాటిపై నిన్ను పొగిడేవారిగా, వాటిని స్వీకరించేవారిగా చేయి, నీవు వాటిని మాపై పరిపూర్ణం చేయి.

اللَّهمَّ إنّي أسْألُكَ خَيرَ المسْألَةِ، وخَيْرَ الدُّعَاءِ، وخَيْرَ النَّجَاح، وخَيْرَ العَمَلِ، وخَيْرَ الثَّوابِ، وخَيْرَ الْحَيَاةِ، وخَيْرَ الْمَمَاتِ، وثَبِّتْنِي، وثَقِّلْ مَوَازِينِي، وحَقِّقْ إيْمانِي، وَارْفَعْ دَرَجاتِي، وَتَقَبَّلْ صَلَاتِي، وَاغْفِرْ خَطِيئَتِي، وَأَسْأَلُكَ الدَّرجَاتِ العُلَا مِنَ الْجَنَّةِ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో ఉత్తమమైన అర్థనను, ఉత్తమమైన దుఆను, ఉత్తమమైన సాఫల్యమును, ఉత్తమమైన ఆచరణను, ఉత్తమమైన ప్రతిఫలమును, ఉత్తమమైన జీవితమును, ఉత్తమమైన మరణమును అర్థిస్తున్నాను. నీవు నన్ను స్థిరంగా ఉంచు, నా పుణ్యముల త్రాసు పళ్ళెములను బరువుగా ఉంచు, నా విశ్వాసమును ధృడపరచు, నా స్థానములను పెంపొందించు, నా నమాజును స్వీకరించు, నా తప్పిదములను మన్నించు. మరియు నేను నీతో స్వర్గములో ఉన్నత స్థానాలను అర్థిస్తున్నాను.

اللَّهمَّ إنّي أَسْأَلُكَ فَوَاتِحَ الْخَيْرِ، وخَوَاتِمَهُ، وَجَوَامِعَهُ، وَأَوَّلَهُ، وَظَاهِرَهُ، وَبَاطِنَهُ، وَالدَّرَجَاتِ الْعُلَا مِنَ الْجَنَّةِ.

ఓ అల్లాహ్! నేను నీతో అన్ని వ్యవహారాల ఉత్తమ ఆరంభమును, ముగింపును, వాటి సమీకరణను, వాటి మొదటిని, వాటి బాహ్యమును, వాటి అంతరంగమును, మరియు స్వర్గములో ఉన్నత స్థానములను అర్థిస్తున్నాను.

اللَّهمّ إِنّي أَسْأَلُكَ خَيْرَ مَا آتِي، وَخَيْرَ مَا أَفْعَلُ، وَخَيْرَ مَا أعْمَلُ، وَخَيْرَ مَا بَطَنَ، وَخَيْرَ مَا ظَهَرَ، وَالدَّرَجَاتِ الْعُلَا مِنَ الْجَنَّةِ.

ఓ అల్లాహ్! నిశ్చయంగా నేను నీతో నేను తీసుకుని వచ్చిన దాని మేలును, నేను చేసిన దాని మేలును, నేను ఆచరించిన దాని మేలును, గోప్యంగా ఉన్నదాని మేలును, బహిరంగంగా ఉన్నదాని మేలును, మరియు స్వర్గములో ఉన్నత స్థానాలను అర్థిస్తున్నాను.

اللَّهمَّ إِنّي أَسْأَلُكَ أَنْ تَرْفَعَ ذِكْرِي، وَتَضَعَ وِزْرِي، وَتُصْلِحَ أَمْرِي، وَتُطَهِّرَ قَلْبِي، وَتُحَصِّنَ فَرْجِي، وَتُنَوِّرَ قَلْبِي، وَتَغْفِرَ لِي ذَنْبِي، وَأَسْأَلُكَ الدَّرَجَاتِ الْعُلَا مِنَ الْجَنَّةِ.

ఓ అల్లాహ్! నిశ్చయంగా నేను నీతో అర్థిస్తున్నాను నీవు నా చర్చను ఉన్నత శిఖరాలకు చేర్చమని, నా భారమును దించమని, నా వ్యవహారమును చక్కదిద్దమని, నా హృదయమును శుద్ధపరచమని, నా మర్మాంగమును రక్షించమని, నా మనస్సులో వెలుగు నింపమని, నా పాపములను మన్నించమని. మరియు స్వర్గములో ఉన్నత స్థానములను నీతో అర్థిస్తున్నాను.

اللَّهمَّ إِنّي أَسْأَلُكَ أَنْ تُبارِكَ فِي نَفْسِي، وَفِي سَمْعِي، وَفِي بَصَرِي، وَفِي رُوحِي، وَفِي خَلْقِي، وَفِي خُلُقِي، وَفِي أَهْلِي، وَفِي مَحْيَايَ، وَفِي مَمَاتِي، وَفِي عَمَلِي، فَتَقَبَّلْ حَسَنَاتِي، وَأَسْأَلُكَ الدَّرَجَاتِ الْعُلَا مِنَ الْجَنَّةِ.

ఓ అల్లాహ్! నిశ్చయంగా నేను నీతో వేడుకుంటున్నాను నీవు నా మనస్సులో, నా చెవులలో, నా కళ్ళలో, నా ఆత్మలో, నా పుట్టుకలో, నా గుణాలలో, నా కుటుంబంలో, నా జీవితంలో, నా మరణంలో, నా ఆచరణలో శుభాలను ప్రసాదించమని. నీవు నా మంచి కార్యములను స్వీకరించు. మరియు నేను స్వర్గములో ఉన్నత స్థానములను నీతో అర్థిస్తున్నాను.

اللَّهمَّ، جَنِّبْنِي مُنْكَرَاتِ الأَخْلاقِ، وَالأَعْمَالِ، وَالأَهْوَاءِ، وَالأدْوَاءِ.

ఓ అల్లాహ్, చెడు గుణాల నుండి, చెడు కర్మల నుండి, చెడు కోరికల నుండి, చెడు రోగాల నుండి నన్ను రక్షించు.

اللَّهمَّ قَنِّعْنِي بِمَا رَزَقْتَنِي، وَبَارِكْ لِي فِيهِ، وَاخْلُفْ عَلَيَّ كُلَّ غَائِبَةٍ لِي بِخَيْرٍ.

ఓ అల్లాహ్ నీవు ప్రసాదించిన దానితో నన్ను సంతృప్తిపరచు మరియు అందులో నా కొరకు శుభమును కలిగించు, నా చేతి నుండి తప్పిపోయిన ప్రతీ దానిపై నాకు మంచి ప్రతిఫలమును ప్రసాదించు.

اللَّهمَّ حَاسِبْنِي حِسَابًا يَسِيرًا.

ఓ అల్లాహ్ నాతో సులభతరమైన లెక్కను తీసుకో.

اللَّهمَّ أَعِنِّي عَلَى ذِكْرِكَ، وَشُكْرِكَ، وَحُسْنِ عِبَادَتِكَ.

ఓ అల్లాహ్ నీ స్మరణ చేయటంపై,నీకు కృతజ్ఞత తెలుపుకోవటంపై,నీ ఆరాధనను మంచిగా చేయటంపై నాకు సహాయం చేయి.

اللَّهم إِنِّي أَسْأَلُكَ إِيمَانًا لَا يَرْتَدُّ، وَنَعِيمًا لَا يَنْفَدُ، وَمُرَافَقَةَ نَبِيِّكَ مُحَمَّدٍ صلى الله عليه وسلم فِي أَعْلَى جَنَّةِ الْخُلْدِ.

ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను మతభ్రష్టత లేని విశ్వాసమును, అంతము కాని అనుగ్రహాలను మరియు శాశ్వత స్వర్గము యొక్క ఉన్నత స్థానంలో నీ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తోడును నీతో కోరుతున్నాను.

اللَّهمَّ قِنِي شَرَّ نَفْسِي، وَاعْزِمْ لِي عَلَى أَرْشَدِ أَمْرِي، اللَّهمَّ اغْفِرْ لِي مَا أَسْرَرْتُ، وَمَا أَعْلَنْتُ، وَمَا أَخْطَأْتُ، وَمَا عَمَدْتُ، وَمَا عَلِمْتُ، وَمَا جَهِلْتُ.

ఓ అల్లాహ్ నా మనస్సు కీడు నుండి నన్ను రక్షించు, నా గొప్ప వ్యవహారముపై నాకు తోడ్పడు, ఓ అల్లాహ్ నేను గోప్యంగా చేసిన దానిని, బహిరంగంగా చేసిన దానిని, నేను చేసిన తప్పిదమును, కావాలని నేను చేసిన దానిని, తెలిసి చేసిన దానిని, తెలియక చేసిన దానిని నీవు నా కొరకు మన్నించు.

اللَّهمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ غَلَبَةِ الدَّيْنِ، وَغَلَبَةِ الْعَدُوِّ، وَشَمَاتَةِ الْأَعْدَاءِ.

((అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మిన్ గలబతిద్దైని, వ గలబతిల్ అదువ్వి, వ షమాతతిల్ అఅ్ దాయి.)) ఓ అల్లాహ్ నిశ్చయంగా నేను నీతో ఋణము పెరగటం నుండి,శత్రువు ఆధిక్యత నుండి,శత్రువుల సంతోషము నుండి శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ اغْفِرْ لِي، وَاهْدِنِي، وَارْزُقْنِي، وَعَافِنِي، أَعُوذُ بِاللَّه مِنْ ضِيقِ الْمَقَامِ يَوْمَ الْقِيَامَةِ.

ఓ అల్లాహ్ నన్ను మన్నించు,నాకు సన్మార్గం చూపు,నాకు ఆహారోపాధిని కల్పించు,నాకు ఆరోగ్యమును ప్రసాదించు. మరియు ప్రళయదినమున ఇబ్బంది గల ప్రదేశమున నిలబడటము నుండి అల్లాహ్ తో నేను శరణు వేడుకుంటున్నాను.

اللَّهمَّ مَتِّعْنِي بِسَمْعِي، وَبَصَرِي، وَاجْعَلْهُمَا الْوَارِثَ مِنِّي، وَانْصُرْنِي عَلَى مَنْ يَظْلِمُنِي، وَخُذْ مِنْهُ بِثَأْرِي.

ఓ అల్లాహ్ నా వినికిడి నుండి, నా చూపు నుండి నాకు ప్రయోజనం కలిగించు, మరియు వాటిని నా వారసులుగా చేయి. మరియు నన్ను హింసించే వారికి వ్యతిరేకంగా నాకు సహాయం చేయి, మరియు అతనితో నా ప్రతీకారం తీర్చుకో.

اللَّهمَّ إِنِي أَسْأَلُكَ عِيشَةً نَقِيَّةً، ومِيتَةً سَوِيّةً، ومَردّاً غَيْرَ مُخْزٍ، ولَا فَاضِحٍ.
ఓ అల్లాహ్! నిశ్చయంగా నేను నీతో స్వచ్ఛమైన జీవితమును, మంచి మరణమును మరియు పరాభవము, అవమానము లేని మరలింపును వేడుకుంటున్నాను.

اللَّهمَّ أَحْسَنْتَ خَلْقِي، فَأَحْسِنْ خُلُقِي.
ఓ అల్లాహ్ నీవు నన్ను ఉత్తమ రూపునిగా సృష్టించినట్లే నా గుణాలను కూడా ఉన్నతముగా మలుచుము.

اللَّهمِ اَغْفِرْ لِلْمُؤْمِنِينَ وَالمُؤْمِنَاتِ.
ఓ అల్లాహ్ విశ్వాసపర పురుషులను మరియు విశ్వాసపర స్త్రీలను మన్నించు.

اللَّهمَّ ثَبِّتني وَاجْعَلْني هَادِيًا مَهْدِيًّا.
ఓ అల్లాహ్ నన్ను స్థిరంగా ఉంచు మరియు నన్ను సన్మార్గం చూపేవానిగా, సన్మార్గం పొందినవాడిగా చేయి.

اللَّهمَّ آتِنِي الْحِكْمَةَ الّتِي مَنْ أُوتِيهَا فَقَدْ أُوتِيَ خَيْراً كَثِيراً.
ఓ అల్లాహ్ నాకు ఆ విజ్ఞతను ప్రసాదించు అది ఎవరికి ఇవ్వబడుతుందో అతను చాలా మేలును ప్రసాదించబడుతాడు.

మరియు అల్లాహ్ కు బాగా తెలుసు. మరియు అల్లాహ్ మన ప్రవక్త అయిన ముహమ్మద్ పై శుభాలను, శాంతిని కలిగించుగాక.

# విషయసూచిక

సమగ్ర దుఆలు (ప్రార్ధనలు) ........................................................ 2

మొదటిది: ఖుర్ఆన్ లోని దుఆలు................................................ 2

రెండవది : సున్నతుల నుండి దుఆలు: ......................................... 9

te411v1.0 - 06/09/2026